సర్వశక్తి వంతులుగా ఉంటారు. ఈ స్థితి అనే ఆశనంపై సదా స్థితులై ఉన్నారా? దీనిని మరో విధంగా స్వరాజ్య అధికారి, లేదా రాజయోగి అంటారు. రాజుల యొక్క భండారం సదా నిండుగా ఉంటుంది. కనుక రాజయోగి అనగా సదా శక్తుల యొక్క భండారం నిండుగా ఉంటుంది. దీనినే శ్రేష్ఠ బ్రాహ్మణ అలౌకీ జీవితం అంటారు. సదా యజమాని అయి సర్వ శక్తులను కార్యంలోనికి ఉపయోగించండి. శక్తిని అనుసరించి అవడానికి బదులు, సదా శక్తిశాలిగా అవ్వండి. కోరికలు కోరే వారిగా కాదు. సదా రాజీగా ఉండేవారిగా అవ్వండి మంచిది.

మధువనం వచ్చే అవకాశం అందరికీ లభిస్తుంది కదా! ప్రాప్తించిన ఈ భాగ్యాన్ని సదా వెంట ఉంచుకోండి భాగ్య విధాతను తోడు పెట్టుకోవడం అంటే భాగ్యాన్ని తోడుపెట్టుకోవడం. మూడు జోన్ల నుండి వచ్చారు. వేర్వేరు స్థానాల నుండి వచ్చిన మూడు నదులు ఇక్కడ కలుసుకున్నాయి. దీనినే త్రివేణి సంగమం అంటారు. బాప్‌దాదా అయితే వరదాతగా అందరికి వరదానం ఇస్తున్నారు. కానీ ఆ వరదానాలను కార్యంలోనికి తీసుకురావడం అనేది ప్రతి ఒక్కరిపై ఉంది. మంచిది.

**నలువైపుల ఉన్న వారసత్వానికి, మరియు వరదానాలకు అధికారిగా అయ్యే ఆత్మలకు, మాస్టర్ సర్వశక్తివాన్ అయ్యే ఆత్మలకు, సంతుష్టత యొక్క అలను వ్యాపించే సంతుష్ట ఆత్మలకు, సదా పరమార్థం ద్వారా వ్యవహారంలో సిద్ధిని ప్రాప్తింప చేసుకునే మహాన్ ఆత్మలకు బాప్‌దాదా యొక్క స్నేహ మరియు శక్తి సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## స్వ పరివర్తనకి ఆధారం - సత్యమైన మనస్సు యొక్క అనుభూతి ... 2-11-87

**కల్పవృక్షం యొక్క ప్రతి ఆకుని సంభాళించేవారు, దయాహృదయుడు అయిన బాప్‌దాదా తన పిల్లలతో అన్నారు -**

ఈరోజు విశ్వపరివర్తకుడు, విశ్వకళ్యాణకారి అయిన బాప్‌దాదా తన యొక్క స్నేహి, సహయోగి, విశ్వపరివర్తక పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరు స్వ పరివర్తన ద్వారా విశ్వ పరివర్తన చేసే సేవలో నిమగ్నమై ఉన్నారు. అందరి మనస్సులో ఈ విశ్వాన్ని పరివర్తన చేయవలసిందే అనే ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. మరియు పరివర్తన కానున్నదే అనే నిశ్చయం కూడా ఉంది లేదా పరివర్తన అయ్యే ఉంది అని అంటున్నారు. కనుక కేవలం నిమిత్తంగా అయ్యి బాప్‌దాదా యొక్క సహయోగి, సహజయోగియై వర్తమానం మరియు భవిష్యత్తుని శ్రేష్ఠంగా తయారుచేసుకుంటున్నారు.

ఈరోజు బాప్‌దాదా నలువైపుల నిమిత్తమై ఉన్న విశ్వపరివర్తక పిల్లలను చూస్తూ విశేషంగా ఒక విషయాన్ని చూస్తున్నారు - అందరూ ఒకే కార్యానికి నిమిత్తులు, స్వ పరివర్తన మరియు విశ్వ పరివర్తన అని అందరి లక్ష్యం ఒక్కటే ఇలా స్వపరివర్తనకి, విశ్వ పరివర్తనకి నిమిత్తం అయినా కానీ నెంబరువారీగా ఎందుకు ఉంటున్నారు? కొంతమంది పిల్లలు స్వ పరివర్తన చాలా సహజంగా మరియు వేగంగా చేసుకుంటున్నారు కానీ మరికొంతమంది ఇప్పుడిప్పుడే పరివర్తనా సంకల్పం

Created by Universal Document Converter

చేస్తారు కానీ స్వయం యొక్క సంస్కారాలు లేదా మాయ మరియు ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులు లేదా బ్రాహ్మణ పరివారం ద్వారా పూర్తి అయ్యే కర్మలఖాతా శ్రేష్ట పరివర్తన యొక్క ఉత్సాహ ఉల్లాసాలను బలహీనం చేసేస్తున్నాయి. మరికొంతమంది పిల్లలు పరివర్తన అయ్యే ధైర్యంలో బలహీనులు. ఎక్కడ ధైర్యం ఉండదో అక్కడ ఉత్సాహ ఉల్లాసాలు ఉండవు. స్వ పరివర్తన లేకుండా విశ్వ పరివర్తనలో మనస్సు కోరుకున్న సఫలత లభించదు. ఎందుకంటే ఈ అలౌకిక ఈశ్వరీయ సేవలో ఒకే సమయంలో మూడు రకాలుగా సేవ చేస్తేనే సిద్ధి లభిస్తుంది. వెనువెంట ఉండవలసిన ఆ మూడు రకాల సేవలు ఏవి? 1. వృత్తి 2. వైబ్రేషన్ 3. వాణి. మూడు శక్తిశాలిగా ఉండాలి మరియు నిమిత్తంగా, నిర్మానంగా మరియు నిస్వార్ధంగా ఉండాలి. దీని ఆధారంగానే మనస్సుకి ప్రియమైన సఫలత వస్తుంది. లేకపోతే సేవ జరుగుతుంది, ఆ సేవలో వచ్చే సఫలత ఆధారంగా స్వయాన్ని లేదా ఇతరులను కొద్ది సమయం కొరకు సంతోషం చేసేసుకుంటున్నారు కానీ మనస్సు కోరుకున్న సఫలత లేదా బాప్‌దాదా చెప్పినటువంటి సఫలత రాదు. పిల్లల సంతోషంలో బాప్‌దాదా కూడా సంతోషం అవుతారు కానీ మనోభిరాముని మనస్సులో శక్తిననుసరించి వచ్చిన ఫలితం తప్పక నమోదు అవుతుంది. శభాష్! శభాష్ అని తప్పక అంటారు, ఎందుకంటే బాబాకి ప్రతి ఒక్క బిడ్డపై సదా వరదాని దృష్టి మరియు వృత్తి ఉంటాయి – ఈ బిడ్డ ఈరోజు కాకపోతే రేపు సిద్ధి స్వరూపంగా అవ్వవలసిందే అని అనుకుంటారు. కానీ బాబా వరదాతతో పాటు శిక్షకుడు కూడా అందువలన ఇక ముందు కొరకు ధ్యాసను కూడా ఇప్పిస్తారు. అయితే, ఈరోజు బాప్‌దాదా విశ్వ పరివర్తనా కార్యంలో విశ్వ పరివర్తకులు అయిన పిల్లల ఫలితాన్ని చూస్తున్నారు. వృద్ధి జరుగుతుంది, ప్రత్యక్షతా పరదా తెరుచుకోవటం కూడా ప్రారంభమైంది. దగ్గరకి వెళ్ళి చూడాలి అని నలువైపుల ఉన్న ఆత్మలలో కోరిక ఉత్పన్నం అవుతూ ఉంది. వినినటువంటి విషయాల ఆధారంగా చూడాలనే పరివర్తనలోకి మారుతున్నారు. ఇవన్నీ పరివర్తన అవుతున్నాయి. అయినా కానీ డ్రామానుసారంగా ఇప్పటి వరకు కూడా బాబా మరియు నిమిత్తమైన కొద్దిమంది శ్రేష్టాత్మల శక్తిశాలి ప్రభావం యొక్క పరిణామం కనిపిస్తూ ఉంది. కానీ ఎక్కువమంది ఈ విధి ద్వారా సిద్ధిని పొందితే చాలా త్వరగా బ్రాహ్మణులందరు సిద్ధి స్వరూపులుగా ప్రత్యక్షమవుతారు. బాప్‌దాదా చూస్తున్నారు – మనస్సుకి ప్రియమైనవారిగా, లోకానికి ప్రియమైనవారిగా, బాబాకి ప్రియమైన వారిగా అయ్యేటందుకు, సఫలతకు ఆధారం అయిన స్వ పరివర్తనలో ఇప్పుడు లోపం ఉంది. స్వ పరివర్తనలో లోపం ఎందుకు? దీనికి ముఖ్య ఆధారం – విశేషంగా ఒక శక్తి యొక్క లోపం. ఆ విశేష శక్తి – అనుభూతి శక్తి.

ఏ పరివర్తనకి అయినా సహజ ఆధారం – అనుభూతి శక్తి. ఎప్పటి వరకు అనుభూతి శక్తి రాదో అప్పటి వరకు అనుభూతి అవ్వదు. ఎప్పటి వరకు అనుభూతి అవ్వదో అప్పటి వరకు బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత యొక్క పునాది గట్టిగా ఉండదు. ఆది నుండి ఉన్న మీ బ్రాహ్మణ జీవితాన్ని ఎదురుగా తీసుకురండి.

మొదటి పరివర్తన – నేను ఆత్మను, బాబా నావాడు; ఈ పరివర్తన దేని ఆధారంగా వచ్చింది? అవును, నేను ఆత్మను, ఈయనే నా తండ్రి అని అనుభవం చేసుకుంటారు. అనుభూతియే అనుభవం చేయిస్తుంది, అప్పుడే పరివర్తన అవుతారు. అనుభూతి పొందనంతవరకు సాధారణరీతిగానే నడుస్తారు. కానీ ఏ ఘడియలో అయితే అనుభూతి శక్తి అనుభవంగా

Created by Universal Document Converter

తయారుచేస్తుందో అప్పుడు తీవ్రపురుషార్థి అయిపోతారు. ఇదేవిధంగా రచయిత విషయంలోనైనా, రచన విషయంలోనైనా అవును, ఇది అదే సమయం, అదే యోగం, నేను కూడా అలాంటి శ్రేష్టాత్మనే అని అనుభూతి చేసుకోనంతవరకు ఉత్సాహ ఉల్లాసాలతో నడవలేరు. కొందరు వాయుమండలం యొక్క ప్రభావం ద్వారా కొద్ది సమయం కొరకు పరివర్తన అవుతారు కానీ అది సదాకాలికంగా ఉండదు. అనుభూతి శక్తి సదాకాలికంగా మరియు సహజంగా పరివర్తన చేస్తుంది.

ఇదేవిధంగా స్వ పరివర్తనలో కూడా ఎప్పటి వరకు అనుభూతి శక్తి ఉండదో అప్పటి వరకు సదాకాలిక శ్రేష్ట పరివర్తన కాలేరు. ఈ విషయంలో విశేషంగా రెండు విషయాల యొక్క అనుభూతి అవసరం. 1. స్వయంలో ఉన్న బలహీనత యొక్క అనుభూతి 2. ఏ పరిస్థితి లేదా వ్యక్తి నిమిత్తమవుతారో వారి కోరిక మరియు వారి మనస్సులోని భావన లేదా వ్యక్తి యొక్క బలహీనత లేదా పరవశ స్థితి యొక్క అనుభూతి. అంటే పరిస్థితి లేదా పరీక్షకి కారణం తెలుసుకుని స్వయం పాస్ అయ్యేటందుకు స్వయం యొక్క శ్రేష్ట స్వరూపం అనుభూతిలోకి రావాలి అనగా నేను శ్రేష్టం, నా స్థితి శ్రేష్టం, పరిస్థితి అనేది పరీక్ష అని అనుకోవాలి. ఈ అనుభూతి సహజంగా పరివర్తన చేసేస్తుంది మరియు ఆ పరీక్ష దాటేస్తారు. ఇతరుల కోరిక లేదా ఇతరుల యొక్క స్వ ఉన్నతి యొక్క అనుభూతి మీ ఉన్నతికి ఆధారం. కనుక అనుభూతి శక్తి లేకుండా స్వ పరివర్తన కాలేరు. దీనిలో కూడా 1. సత్యమైన మనస్సు యొక్క అనుభూతి 2. చతురతతో కూడిన అనుభూతి. ఎందుకంటే చాలా జ్ఞానసాగరులుగా అయిపోయారు. అందువలన సమయాన్ని చూసి తమ పనిని చక్కబెట్టుకునేటందుకు, తమ పేరుని ప్రఖ్యాతి చేసుకునేటందుకు ఆ సమయంలో తమ లోపాన్ని అనుభూతి చేసుకున్నా కానీ స్వయంలో పరివర్తన తీసుకువచ్చేటంత శక్తి ఆ అనుభూతిలో ఉండదు. కనుక మనస్సు యొక్క అనుభూతి మనోభిరాముని ఆశీర్వాదాలను ప్రాప్తింప చేస్తుంది మరియు చతురతతో కూడిన అనుభూతి కొద్ది సమయానికి ఇతరులను సంతోషపరుస్తారు మరియు స్వయాన్ని కూడా సంతోషం చేసుకుంటారు.

మూడవ రకమైన అనుభూతి - ఇది సరైనది కాదు అని మనస్సు భావిస్తుంది, ఇది యదార్థం కాదు అని వివేకం చెప్తూ ఉంటుంది కానీ బాహ్య రూపంగా తమని తాము మహారథిగా రుజువు చేసుకునేటందుకు, పరివారంలో తమ పేరుని ఏ రకంగాను బలహీనం లేదా తక్కువ చేసుకోకుండా ఉండేటందుకు ఆ వివేకాన్ని హత్య చేసేస్తారు. ఇలా వివేకాన్ని హత్య చేయటం కూడా పాపం. ఎలాగైతే ఆత్మహత్య అనేది మహాపాపమో అదేవిధంగా ఇది కూడా పాపఖాతాలోకి జమ అవుతుంది. అందువలన బాప్‌దాదా నవ్వుకుంటూ ఉంటారు మరియు వారి మనస్సు యొక్క మాటలు కూడా వింటూంటారు. వారి మాటలు చాలా సుందరంగా ఉంటాయి. అటువంటి అనుభూతి ఉన్నవారు ముఖ్యంగా ఏమంటూ ఉంటారంటే ఎవరికేమి తెలుసు, అందరూ ఈవిధంగానే ఉన్నారు.... అని అంటారు. కానీ బాబాకి అయితే ప్రతి ఆకు గురించి తెలుసు కదా! మీరు నోటితో చెప్తేనే ఆయనకి తెలుస్తుంది అని అనుకోకండి. బాబాకి అన్నీ తెలుసు అయినా కానీ భోళానాథుని రూపంతో ఏమీ తెలియనట్లుగా భోళాతనంతో పిల్లలను నడిపిస్తున్నారు. తెలిసి ఉన్నా కానీ భోళాగా ఎందుకు అవుతున్నారు? ఎందుకంటే బాబా దయాహృదయుడు, మీకు పాపం మీద పాపం పెరగనివ్వకుండా దయ చూపిస్తారు. అర్థమైందా? ఇటువంటి పిల్లలు చాలా చతురమైనవారు. ఇటువంటి వారు బాబా ముందుకి లేదా నిమిత్తమైన వారి ముందుకి చాలా

Created by Universal Document Converter

చతురులుగా వస్తారు. అందువలన బాబా దయాహృదయునిగా, భోళానాథునిగా అయిపోతారు. ప్రతి బిడ్డ యొక్క ప్రతి కర్మ యొక్క, మనస్సులోని సంకల్పాల యొక్క ఖాతా ప్రతి సమయం బాప్‌దాదా దగ్గర స్పష్టంగా ఉంటుంది. అందరి మనస్సులను తెలుసుకోవలసిన అవసరం లేదు కానీ ప్రతి ఒక్కరి యొక్క మనస్సు యొక్క ప్రతీ స్పందన స్పష్టంగా ఉండనే ఉంటుంది. అందువలనే నేను ప్రతి ఒక్కరి మనస్సు గురించి తెలుసుకోను అని చెప్తాను ఎందుకంటే తెలుసుకోవలసిన అవసరమే లేదు, స్పష్టంగా ఉండనే ఉంటుంది. ప్రతి ఘడియ యొక్క హృదయ స్పందన లేదా మనస్సు యొక్క సంకల్పాల చార్ట్ బాప్‌దాదా ఎదురుగా ఉంటుంది. కావాలంటే చెప్పగలరు కూడా, బాబా చెప్పలేరు అని అనుకోకండి. తారీఖు, స్థానం, సమయం మరియు ఏమేమి చేశారో అన్నీ చెప్పగలరు. అన్నీ తెలిసినా కానీ అమాయకంగా ఉంటున్నారు. ఈరోజు చార్ట్ అంతా చూశాను.

స్వ పరివర్తన తీవ్రవేగంగా జరగకపోవడానికి కారణం – సత్యమైన మనస్సు యొక్క అనుభూతి లోపం. అనుభూతి శక్తి చాలా మధుర అనుభవాలు చేయిస్తుంది. ఒకొక్కసారి స్వయాన్ని బాబా యొక్క కంటిరత్నాలుగా అంటే నయనాలలో ఇమిడి ఉన్న శ్రేష్ఠ బిందువుగా అనుభవం చేస్కోండి. నయనాలలో బిందువే ఇమడగలదు, శరీరం అయితే ఇమడలేదు కదా! ఒకొక్కసారి స్వయాన్ని బాబా మస్తకంపై మెరిసే మస్తకమణిగా అనుభవం చేస్కోండి. మెరిసే సితారగా అనుభవం చేస్కోండి. ఒకొక్కసారి స్వయాన్ని బ్రహ్మాబాబాకి సహయోగిగా, కుడిభుజంగా, సాకార బ్రాహ్మణ రూపంలో బ్రహ్మ యొక్క భుజాలను అనుభవం చేస్కోండి, ఒకొక్కసారి అవ్యక్త ఫరిస్తా స్వరూపాన్ని అనుభవం చేస్కోండి. ఇలా అనుభూతి శక్తితో చాలా అమూల్య అలౌకిక అనుభవం చేస్కోండి. కేవలం జ్ఞానంగా వర్ణించటం కాదు, అనుభవం చేస్కోండి. ఈ అనుభూతి శక్తిని పెంచుకోండి. అప్పుడు మరోవైపు యొక్క బలహీనత స్వతహాగానే స్పష్టమవుతుంది. శక్తిశాలి దర్పణం మధ్యలో చిన్న మచ్చ కూడా స్పష్టంగా కనిపిస్తుంది మరియు పరివర్తన చేసుకుంటారు. కనుక స్వ పరివర్తనకి ఆధారం అనుభూతి శక్తి అని అర్ధమైందా! శక్తిని కార్యంలో ఉపయోగించండి, ఇది ఒక శక్తి, అది ఒక శక్తి అని కేవలం లెక్కించి సంతోషపడకండి. వాటిని స్వయం కొరకు, సర్వుల కొరకు, సేవ కొరకు సదా ప్రతి కార్యంలో ఉపయోగించండి. అర్ధమైందా? బాబా ఇదే పని చేస్తూ ఉంటారా! అని కొంతమంది పిల్లలు అంటున్నారు. కానీ బాబా ఏమి చేస్తారు, మిమ్మల్ని వెంట తీసుకువెళ్ళాలి కదా! వెంట తీసుకువెళ్ళాలంటే వెళ్ళేవారు కూడా ఆవిధంగానే ఉండాలి కదా! అందువలన సహయెగులందరు సమానం అయిపోవాలని చూస్తూ ఉంటారు మరియు సమాచారం చెప్తూ ఉంటారు. వెనుక వచ్చేవారి విషయం అయితే లేనేలేదు. వారు చాలా గుంపుగా ఉంటారు. కానీ సహయోగులు మాత్రం సమానమైనవారు ఉండాలి కదా! మీరు వెంట వచ్చేవారా లేక గుంపులో వచ్చేవారా? గుంపు అయితే చాలా పెద్దది ఉంటుంది, అందువలనే శివుని పెళ్ళి ఊరేగింపు ప్రసిద్ధి. ఇలా ఊరేగింపుగా గుంపులో వచ్చేవారు రకరకాలుగా ఉంటారు కానీ వెంట వచ్చేవారు సమానమైనవారు కావాలి కదా! మంచిది.

బాబా ఇల్లు అంటే మీ ఇల్లు. విశ్రాంతిగా అందరూ వచ్చారు. మనస్సు యొక్క విశ్రాంతి స్థూల విశ్రాంతిని కూడా ఇస్తుంది. మనస్సు విశ్రాంతిగా లేకపోతే విశ్రాంతి సాధనాలు ఉన్నా కానీ అవిశ్రాంతిగా ఉంటారు. మనస్సు యొక్క విశ్రాంతి అనగా మనస్సులో సదా [illegible] పాటు

Created by Universal Document Converter

ఉండటం, అందువలనే ఏ పరిస్థితిలోనైనా విశ్రాంతిని అనుభవం చేసుకుంటున్నారు. విశ్రాంతిగా ఉన్నారు కదా లేక అప్పుడప్పుడు అవిశ్రాంతిగా కూడా ఉంటున్నారా? అయినా కానీ మధురమైన డ్రామాగా భావించండి. మేళా అయితే జరుపుకుంటున్నారు, బాబాని కలుసుకోవటం, పరివారాన్ని కలుసుకోవటం ఇలా మేళా జరుపుకునే నిర్ణయం మధురమైనది. మంచిది.

సర్వ శక్తిశాలి శ్రేష్ఠాత్మలకు, సమయానికి ప్రతి శక్తిని కార్యంలోకి తీసుకవచ్చే తీవ్ర పురుషార్థి పిల్లకు, సదా స్వ పరివర్తన ద్వారా సేవలో మనస్సుకి ప్రియమైన సఫలత పొందే మనస్సుతో సంతోషంగా ఉండే పిల్లలకు, సదా మనోభిరాముడైన బాబా ముందు సత్యమైన మనస్సుతో స్వయాన్ని స్పష్టం చేసుకున సఫలతా స్వరూప శ్రేష్ఠాత్మలకు మనోభిరాముడైన బాప్‌దాదా యొక్క మనస్పూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## నిరంతర సేవాధారిగా అవ్వడానికి సాధనం - నాలుగు రకాలైన సేవలు. 6-11-87

**ఆశీర్వాదాలతో జోలెను నింపేటువంటి, విధాత, వరదాత బాప్‌దాదా తన సేవాధారి పిల్లల సేవా చార్ట్‌ను చూస్తూ మాట్లాడుతున్నారు!**

ఈరోజు విశ్వకళ్యాణకారి, విశ్వసేవాధారి బాబా తన యొక్క విశ్వసేవాధారి, సహయోగి పిల్లలని చూస్తున్నారు. ప్రతి ఒక్కరు నిరంతర సహజయోగితో పాటు వెనువెంట నిరంతర సేవాధారిగా ఎంత వరకు అయ్యారు? అని. ఎందుకంటే స్మృతి మరియు సేవ – రెండింటి (బేలన్స్) సమానత సదా బ్రాహ్మణ జీవితంలో బాప్‌దాదా మరియు సర్వబ్రాహ్మణాత్మల యొక్క ఆశీర్వాదాలకు పాత్రులుగా చేస్తుంది. ఈ సంగమయుగంలోనే బ్రాహ్మణ జీవితంలో పరమాత్మని ఆశీర్వాదాలు మరియు బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయి. అందువలనే ఈ చిన్న జీవితంలో సర్వప్రాప్తులు మరియు సదాకాలిక మైన ప్రాప్తులు సహజంగా ప్రాప్తిస్తాయి. ఈ సంగమయుగాన్ని విశేషంగా ఆశీర్వాదాల యుగం అని అంటారు. అందువలనే ఈ యుగాన్నే మహాన్ (గొప్ప) యుగం అని అంటారు. స్వయం బాబా ప్రతి శ్రేష్ఠకర్మ, ప్రతి శ్రేష్ఠ సంకల్పం ఆధారంగా ప్రతి బ్రాహ్మణ పిల్లలకు ప్రతి సమయం మనస్సు నుండి ఆశీర్వాదాలు ఇస్తూ ఉంటారు. ఈ బ్రాహ్మణ జీవితం పరమాత్మ ఆశీర్వాదాల పాలన ద్వారా వృద్ధి పొందే జీవితం. భోళానాథుడైన తండ్రి ఆశీర్వాదాలతో జోలెను నింపి విశాలహృదయంతో పిల్లలకి ఇస్తున్నారు. కానీ ఆ ఆశీర్వాదాలు తీసుకోవడానికి ఆధారం – స్మృతి మరియు సేవ యొక్క సమానత. నిరంతరయోగిగా అవ్వటంతో పాటు వెనువెంట నిరంతర సేవాధారి అవ్వాలి. సేవ యొక్క గొప్పతనం సదా బుద్ధిలో ఉంటుందా?

కొంతమంది పిల్లలు సేవకి అవకాశం లభించినప్పుడు లేదా సాధనాలు మరియు సమయం లభించినప్పుడు సేవ చేస్తాము అంటున్నారు కానీ ఎలా అయితే స్మృతి అనేది నిరంతరం మరియు సహజంగా అనుభవం అవుతుందో అలాగే సేవ కూడా నిరంతరం మరియు సహజంగా

Created by Universal Document Converter